# రైతుబంధును నిలిపిన కాంగ్రెస్

- మంత్రి డాక్టర్ శ్రీనివాస్‌గౌడ్

మహబూ బ్‌ న గర్ టౌన్, నవం బర్ 27 : రైతుబంధును నిలిపి అన్నదాత కడుపుపై కొట్టిన కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని మహబూ బ్‌ న గర్ బీఆర్ ఎస్ అభ్యర్థి డాక్టర్ శ్రీనివా స్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 34వ వార్డు మార్కెట్‌యార్డు సమీపంలో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రం ఏర్పాడిన తరువాత వ్యవసాయం రంగానికి సీఎం కేసీఆర్ పెద్ద పీత వేశార న్నారు. రైతుబంధు, 24 గంటల ఉచిత కరెంట్, ప్రాజెక్టులు నిర్మాణ కోసం కృషి చేశారని గుర్తు చేశారు. డిసెం బర్ 3 తరువాత పెరిగిన రైతుబంధు రైతుల ఖాతాలో వేస్తామని మంత్రి భరో సానిచ్చారు. మళ్లీ కాంగ్రెస్ వస్తే అన్ని సంక్షేమా పథకలు తీసేస్తారు, 3 గంటల కరెంట్ మాత్రమే ఇస్తారు. మహబూ బ్‌ న గర్‌లో ప్రతి వార్డును అభివృద్ధి చేశామని, భవిష్యత్తు మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. మహబూ బ్‌ న గర్‌ను అన్ని విధాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తా నని ప్రజలంతా సహకరించి ఎన్నికల్లో ఆఖండ విజయం సాధిం చే దుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్‌రహెమాన్, వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ తాటిగణేశ్, కౌన్సిలర్లు కోట్ల నర్సింహ, గోవిందు, సాయిలు పాల్గొన్నారు.



మంత్రికి మద్దతు ప్రకటిస్తున్న ఎరుకల సంఘం నేతలు



బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు



ప్రచారానికి హాజరైన జనం

### బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుదాం

మహబూ బ్‌ న గర్, నవం బర్ 27 : మీ ఒకడిలా కార్మి కుడినై పనిచేసుకుంటు వస్తున్నానని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని హ్యూండయ్, మారుతి సుజుకీతో పాటు పలు ఆటో మోబైల్స్ షోరూంలలో విధులు నిర్వహి స్తున్న ఉద్యోగులతో, కార్మికులతో మంత్రి శ్రీనివా స్ గౌడ్ అప్యాయంగా సంభాషించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివా స్‌గౌడ్‌తో బెక్కరి రాంరెడ్డి మాట్లా డుతూ జయరామ మారుతి షోరూంలో కేవలం నెలకు 50 కార్లు అమ్ముడు పోయేవని, నేడు ప్రతి నెలకూ 300 వరకు విక్రయం జరు గుతుం డని తెలిపారు. 2014 తరువాత ఎంతో వేగంగా మహబూ బ్‌నగర్ అభివృద్ధి జరిగిందని తెలియజేశారు. కారుకు గుర్తుకు ఓటు వేసి మన అందరం మద్దతు ప్రక టిద్దామని సూచిం చారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛంను బెక్కరి రాంరెడ్డి అందజేసి శుభా కాంక్షలు తెలియజేశారు. అంతకుముందు ఎరుకుల సంఘం నేతలు మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు మద్దతు ప్రకటిం చారు. మంత్రి గెలుపునకు పూర్తిస్థాయిలో సహాయ సహకా రాలు అందిస్తామని సంఘం నేతలు పోచయ విశ్వనాథ, శేఖర్, రాజశేఖర్, బబ్లూ, శివ, అచ్యుత్, స్వామి, రాంచంద్రయ్య, సిలుమూర్తు కృష్ణయ్య తెలిపారు.

### అభివృద్ధికి అకర్షితులై..

మహబూ బ్‌నగర్ అర్బన్, నవంబర్ 27 : మహబూ బ్‌న గర్ నియో జకవర్గంలో పదేం డ్లుల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు అకర్షితులై కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి అధికార బీఆర్ఎస్‌లో చేరు తున్నారని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 24వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు హామెద్ షేక్, నూరుల్లా, అబిద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇబ్రహీం, ఖాజా ఖాన్, బాబా, మథిన్, నయీం, అంజాద్ సహా సుమారు 25 మంది, సత్యమన్న కాలనీకి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు 25 మంది మంత్రి శ్రీనివా స్‌గౌడ్ సమక్షంలో అధికార బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు.

## పనులు సమర్థవంతంగా చేయండి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

మహబూ బ్‌ న గర్, నవం బర్ 27 : ఈ నెల 30వ తేదీన జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబం ధించి ముందు రోజు చేయాల్సిన పనులను సమర్థవం తంగా పక్కాగా చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. సోమవారం హైదరా బాద్ నుంచి వీసీ ద్వారా జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో మాట్లా డారు. పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు నిర్వహించే విధుల్లో సెక్టోరల్ అధికారులు చాలా ముఖ్య మైన వారని అందువల్ల వారికి సంబంధిం చిన ఫోన్ నెంబర్లు, ప్రిసైడింగ్ అధికారుల నెంబర్లను రిటర్నింగ్ అధికారులు తప్పని సరిగా సిద్ధంగా ఉంచుకోవాల న్నారు. సెక్టోరల్ అధికారులతో ముందే ప్రత్యక్షంగా మాట్లాడమే కాకుండ వారికి తెలిసి ఉండాల న్నారు. ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం చెప్పాలని, పోలింగ్ కేంద్రాల తోపాటు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల్లో సౌక ర్యాలపై జిల్లా ఎన్నికల అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరిం చాలని తెలిపారు. కమ్యూనికేషన్ ప్లాన్, ఓటర్లకు సౌకర్యాలు చేయాల్సినవి ? చేయకూ డనివి ?తోపాటు తదితర అంశాలపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించాల న్నారు. ఈ వీసీకి డిప్యూటీ సీఈవో సర్ఫరాజ్ అహ్మద్, లోకేశ్‌లు మాట్లాడుతూ ఈవీఎంల థర్డ్ ర్యాండమైజేషన్, మాక్‌పో లింగ్‌తో పాటు మరిన్ని ఎన్నికల ప్రవర్తన నియమావళి బృందాలను ఏర్పాటు చేయడం వంటి అంశాలపై శ్రద్ధ వహించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు, పోలింగ్ పార్టీల ఏర్పాటు తదితర అంశాలపై వివిధ సూచనలు చేశారు. కార్య క్రమంలో కలెక్టర్ రవి నాయక్, మహబూ బ్‌న గర్, జడ్చర్ల, దేవరకద్ర రిటర్నింగ్ అధికారులు అనీల్‌కుమార్, ఎస్. మోహన్‌రావు, ఎన్.నటరాజ్ పాల్గొన్నారు.

## బీసీ బహుజనులంతా శ్రమించాలి

మహబూ బ్‌ న గర్, నవంబర్ 27 : మన అందర్ని ముందుకు నడిపిస్తూ మన వెన్నంటే ఉంటూ రాత్రి పగలు బేదం లేకుండా అభివృద్ధే తమ కర్తవ్యంగా అడుగులు వేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గెలుపునకు బీసీ బహుజనలందరూ శ్రమిం చాల్సిన అవసరం ఎంతైన ఉందని బీసీ సంక్షేమ శాఖ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లా డారు. ఒక్క క్షణం అలోచించి చూడండి.. గతంలో గిప్పుడు కాదు.. మన బిడ్డ భవిష్యత్తు గూరించి అలో చన చేయాల్సిన అవ సరం ప్రతి బీసీ బహుజనులపై ఉందన్నారు. కొందరూ అగ్ర వర్ణకు లాల వారు అందరూ ఒక పక్కా ప్లానింగ్ ప్రకారం ముందుకు సాగుతూ బీసీ అయిన మంత్రి శ్రీనివా స్‌గౌ డ్‌కు వ్యతిరేకం చేస్తున్నారని ఇది మనం అందరం గమనిం చాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. పార్టీలతో సంబంధం లేకుండ మనకు అణిముత్యంగా ఉన్న మంత్రి శ్రీనివా స్‌గౌడ్‌ను గెలిపించుకునేందుకు అందరూ శయశక్తులుగా కృషి చేయాలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ క్రిష్ణ, కార్యదర్శి సుధాకర్ ముదిరాజ్, విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ రామకృష్ణ, మున్నూరు రాజు, ఉదయ్ పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Manne Chandrashekar S/o Manne Hanmaiah, age 52 years, Occ: Agri, R/o H.No.1-8/3, Saalveed Village, Kulakcherla Mandal, Vikarabad Dist.**Applicant/ Borrower,** Manne Krishna Yadav S/o Manne Chandrashekar, age 22 years, Occ: Agri., R/o H.No. 1-8/3, Saalveedi village, Kulakcherla mandal, Vikarabad Dist. గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

***SCHEDULE OF THE PROPERTY***

House bearing H.No. 1-1A/3, Assessment No. 321016800010, Plinth area Ground floor 551 SFt., first floor 201.4 Sft., constructed in plot admeasuring 101.17 Sq. Yrds., situated at Kandenpalli village Shivara of Damargidda Mandal, Narayanpet Dist., which is bounded as under : **East:** Donor's place, **West:** Donor's place, **North:** Donor's place, **South:** Road.

**MALLIKARJUN** B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

# బీఆర్ఎస్‌లో చేరికలు



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కంచన్‌పల్లి కాంగ్రెస్ నాయకులు

మహ్మదా బాద్, నవంబర్ 27 : మండల పరిధిలోని కంచన్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి పలువురు కార్యకర్తలు చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. అనంతరం బీఆర్ ఎస్‌లో చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఎవరూ ఇముడలేరని పార్టీలో పని చేసే వారికి గుర్తింపు ఉండదని ఆరో పించారు. అభివృద్ధి సంక్షేమం ఒక్క బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరం కష్టపడి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిం చుకుం టామని పేర్కొన్నారు. కార్య క్రమంలో సర్పంచ్ అంజిలయ్య, సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్, మాజీ ఎంపీపీ సంజీవరెడ్డి, బీఆర్ఎస్ మండలా ధ్యక్షుడు భిక్షపతి, నాయకులు గోపా ల్‌రెడ్డి, నర్సప్ప, రాములు, ర్యాకంరాజు, పోతుల వెంకటయ్య, కృష్ణయ్య, కుర్మ శ్రీను, సాయికు మార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# శ్రీనివాస్‌గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

- పలు గ్రామాల్లో ప్రచారం చేపట్టిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సతీమణి శారద



మహబూబ్‌నగర్ టౌన్ : 27వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కుటుంబ సభ్యులు

హన్వాడ, నవం బర్ 27 : ఆయా గ్రామాల్లో చేసిన అభివృద్ధిని చూసి అధిక మెజార్టీతో మంత్రి శ్రీనివా స్ గౌడ్‌ను గెలిపిం చాలని మంత్రి శ్రీనివా స్‌గౌడ్ సతీమణి శారద అన్నారు. సోమవారం మండలంలోని నాయినోనిపల్లి, దచ్చుక్‌పల్లి గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేప ట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ పాత కోత్త అని తేడా లేకుండా కలిసికట్టుతో కారును గెలిపిం చాలని కోరారు. మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు. దేశంలోనే సీఎం కేసీఆర్ రాష్టాన్ని నిలిపార న్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చిన్నచెన్నయ్య, బాలకిష్టారెడ్డి, ఎంపీటీసీ చెన్నయ్య, నాయకులు గంగా పురి, వెంకటయ్య, మహిళలు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

మహబూ బ్‌నగర్‌టౌన్, నవం బర్ 27 : బీఆర్ ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, మంత్రి శ్రీనివా స్‌గౌడ్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపిం చుకుం దామని ఆయన సతీమణి శారద అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 27వ వార్డులోని సోఫియామజీద్ తదితర ప్రాంతాల్లో వార్డు కౌన్సిలర్ సంధ్యతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి వార్డులో అభివృద్ధి కార్య క్రమాల తో పాటు మహబూ బ్‌నగర్ పట్టణంలో ఊహించని అభివృద్ధి జరిగిం దన్నారు. 46వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ తాటిగణేశ్, ఆయా వార్డుల్లో వార్డు కౌన్సిలర్లు, నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఆయా వార్డు నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.

NT-314461

**PLOT FOR SALE**

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.

NT-314453

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified 4 lines Advt

Rs. 200/- Only (B/W)

Additional Line 50/- Only

For Advertisement Enquiry Please Contact...

9182777641
9182777654
9182777794